www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

పేపర్ మిల్లు యాజమాన్యం
నిరంకుశత్వం

- నోటీసులు ఇవ్వకుండానే లాకౌట్ ప్రకటించిన వైనం
- భారీగా మోహరించిన పోలీసులు
- ఆందోళనలో కార్మికులు

లాకౌట్ ప్రకటించడంతో పేపరు మిల్లు వద్ద మోహరించిన పోలీసులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమహేంద్రవరంలోని ఎపి పేపర్ మిల్ యాజమాన్యం కార్మికుల పట్ల అత్యంత నిరంకుశత్వంగా వ్యవహరిస్తోంది. వేతనాలు పెంచకుండా జాప్యం చేయడమే కాకుండా ఇప్పుడు ఏకంగా లాకౌట్‌ను ప్రకటించింది. బుధవారం బి-షిఫ్ట్‌ను నిలిపేసి భారీగా పోలీసులను మొహరింపజేసి లాకౌట్ నోటీసులను గేటుకు అంటించి మూసేసింది. దీంతో కార్మికులు మిల్లు బయటే నిల్చుండిపోయారు. లాకౌట్ ప్రకటించిన నేపథ్యంలో పేపర్‌మిల్లు కార్మికులు, కార్మిక సంఘాల పెద్ద సంఖ్యలో పేపరుమిల్లు వద్దకు చేరుకున్నాయి. అప్పటికే యాజమాన్యం భారీ సంఖ్యలో పోలీసులను మొహరింపజేసింది. గేటు వద్ద నుంచి కార్మికులను వెళ్లిపోవాలని పోలీసులు హుకుం జారీ చేశారు. లాకౌట్‌పై కార్మికులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పేపర్‌మిల్లులో 700 మంది పర్మినెంట్ కార్మికులు, 1,300 మంది కాంట్రాక్టు కార్మికులు, మరో వేయిమందికి పైగా కార్డు లేని కాంట్రాక్టు కార్మికులు మొత్తంగా 3,500 మంది వరకూ పనిచేస్తున్నారు. లాకౌట్‌తో వీరందరూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వేతన ఒప్పందం కోసం
22 రోజులుగా కార్మికుల సమ్మె

2017లో పేపరుమిల్లు యాజమాన్యం చివరి సారిగా వేతన ఒప్పందం చేసుకుంది. 2020 జూన్‌తో ఈ వేతన ఒప్పందం గడువు ముగిసింది. కరోనా నేపథ్యంలో వేతన ఒప్పందాన్ని యాజమాన్యం వాయిదా వేస్తూ వచ్చింది. కరోనా సమయంలోనూ కార్మికులు పని చేశారు. కరోనా ఏడాది ఏకంగా రూ.100 కోట్లకు పైగా లాభాలను కంపెనీ ఆర్జించింది. అయినప్పటికీ వేతనాలు పెంచేందుకు యాజమాన్యం ముందుకు రాలేదు. దీంతో దఫదఫాలుగా కార్మికులు పలుమార్లు వేతన ఒప్పందం కోసం వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు. అయినా యాజమాన్యం స్పందించలేదు. ఇదే విషయమైన ఈ నెల 2వ తేదీ నుంచి పేపరు మిల్లులోని 11 కార్మిక సంఘాలు శాంతి యుతంగా సమ్మెను ప్రారంభించాయి. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఈ నెల 12న సమావేశానికి పిలిచినా యాజమాన్యం గైర్హాజరైంది. ఈ నేపథ్యంలో కార్మికులు కలెక్టరు కె.మాధవీలతను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి ఆమె స్పందించి యాజమాన్యాన్ని సమావేశానికి పిలిచింది. దీనికీ యాజమాన్యం హాజరు కాలేదు. అంతేకాకుండా ఈ నెల 20న నో వర్క్-నో పే ప్రకటించింది. తాజాగా లాకౌట్‌ను ప్రకటించింది. 2లో..

నామినేషన్లకు భారీ ఖర్చు

- అభ్యర్థి ఖర్చు రూ.50 లక్షలపైనే
- పెద్ద ఎత్తున జన సమీకరణ
- భారీగా విందు 'పార్టీ'లు

ఇటీవల పవన్ కల్యాణ్ నామినేషన్‌కు హాజరైన జనసందోహం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల వేళ ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖర్చులకు ఏమాత్రం వెనకాడడం లేదు. గెలుపే లక్ష్యంగా ఓటర్లను ఆకట్టుకునే పనిలో భాగంగా భారీగా సొమ్ములు ఖర్చు చేస్తున్నారు. ఈ నెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కాగా జిల్లాలోని ఒక పార్లమెంట్ సహా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఉత్సాహంగా నామినేషన్ల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉంటుంది. చివరి రోజు గురువారం కూడా భారీ సంఖ్యలో నామినేషన్లు వేయనున్నారు.

బలాన్ని చాటుకునే విధంగా

ప్రధానంగా అధికార వైసిపి అభ్యర్థులతో పాటు టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులు తమ బలాన్ని చాటుకునే విధంగా నామినేషన్ల కార్యక్రమాలను ఆర్భాటంగా సాగిస్తున్నారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నారు. ఒక్కో అభ్యర్థి కేవలం నామినేషన్ కార్యక్రమం కోసమే రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు ఖర్చు చేస్తుండడం విశేషం. ఈ నెల 19న కాకినాడ సిటీ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా వనమాడి కొండబాబు, రూరల్ నియోజకవర్గం జనసేన అభ్యర్థిగా పంతం నానాజీ, 22న వైసిపి అభ్యర్థి కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ నుంచి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, తుని కూటమి అభ్యర్థి యనమల దివ్య, పిఠాపురంలో అధికార పార్టీ అభ్యర్థి వంగా గీత, 23న జనసేన అధినేత పవన్ కళ్యాణ్, 24న కాకినాడ పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్, తుని అసెంబ్లీ అభ్యర్థిగా వైసిపి నుంచి దాడిశెట్టి రాజా నామినేషన్లను దాఖలు చేశారు. గత ఎన్నికలకు భిన్నంగా ఈసారి నామినేషన్లు వేసే కార్యక్రమం సాగిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. భారీ సంఖ్యలో జన సమీకరణకు పెద్ద ఎత్తున సొమ్ములు ఈసారి మరింత ఎక్కువగా అభ్యర్థులు ఖర్చు చేశారు. ఒక్కో అభ్యర్థి 10 వేల నుంచి 20 వేల మందిని సమీకరిస్తూ ర్యాలీలు చేస్తున్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వాళ్ళకి ఒక్కొక్కరికీ రూ.300 నుంచి 500 సమర్పిస్తున్నట్లు సమాచారం. మోటార్ బైకులకు పెట్రోలు ఖర్చులు కూడా ఇస్తున్నట్లు తెలిసింది. జనాల్ని తరలించే ఒక్కో ఆటోకి రూ.వెయ్యి వరకూ ఇస్తున్నారు. మాంసాహారంతో పెద్ద ఎత్తున విందులు ఏర్పాటు చేస్తున్నారు. ఇలా ఎన్నికల కమిషన్ నిబంధనలను ఖాతరు చేయకుండా సొమ్ములు ఖర్చు చేయడం కోసం అభ్యర్థులు పోటీ పడుతుండడం విశేషం.

పోలీస్ అబ్జర్వర్ మీనాకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్పెషల్ జనరల్ ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ బలరామ్ మీనాకు బుధవారం పి.జగదీష్ బుధవారం ఘనంగా స్వాగతం పలికారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో పోలీస్ ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించేందుకు బుధవారం స్పెషల్ జనరల్ ఎలక్షన్ పోలీస్ అబ్జర్వర్ బలరామ్ మీనా రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా మీనాను ఎస్‌పి పి.జగదీష్ మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, ఘన స్వాగతం పలికారు.

కార్టూ'నిజం'



సిపిఎం ఎన్నికల మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి, దానికి వంత పాడుతున్న టిడిపి, జనసేన పార్టీలను, రాష్ట్రంలో నియంతృత్వ పాలన చేస్తున్న వైసిపిలను ఓడించాలని సిపిఎం విజ్ఞప్తి చేసింది. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ఎన్నికల ప్రణాళికను, పార్టీ నాయకులు విడుదల చేశారు. దేశంలో అభివద్ధి అంతా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, గుజరాత్ మోడల్ పక్కకు పోయిందని, దేశ ప్రజలపై భారాలు వేసి, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను చిదిమేసి కార్పొరేట్ వర్గాలకు రాయితీలు కట్టబెట్టారని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ విమర్శించారు. దేశ రాజ్యాంగ హక్కులు, రాష్ట్రాల హక్కులు హరించి వేస్తూ, ప్రశ్నించే వారిపై నిర్బంధాలకు గురి చేస్తున్నారని, అటువంటి బిజెపితో ప్రత్యక్షంగా టిడిపి, జనసేన జత కట్టాయని వీరు, రాష్ట్ర హక్కులు ఎలా సాధిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయని బిజెపితో వైసిపి ఎందుకు లాలూచీ పడుతోందని సిపిఎం ప్రశ్నిస్తున్నట్టు చెప్పారు. దేశంలో బిజిపి నియంత్రత్వం అమలు చేస్తుంటే, రాష్ట్రంలో వైసిపి నిర్బంధాలతో పాలన చేస్తోందన్నారు. ప్రజలపై అనేక రకాల పన్నులు భారాలు వేశారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పోర్టులనూ అదానీకి కట్టబెట్టారని కేంద్రం తెచ్చిన అన్ని చట్టాలను వైసిపి సమర్థించిందన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులు ఈ ఎన్నికల్లో రాజ్యాంగ రక్షణ, ఫెడరల్ రాజ్యాంగ హక్కులు, లౌకిక వ్యవస్థ, రక్షణకు కట్టుబడి, దేశంలో కులగణన ద్వారా సామజిక న్యాయానికి కట్టుబడి ఉన్నట్టు సిపిఎం తెలిపింది. రాష్ట్ర విభజన హామీలు అమలుకు పోరాడే పార్టీలను గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జి పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రణాళిక విస్తతంగా ప్రజల్లోకి తీసుకువెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరావు, మేడిశెట్టి వెంకట రమణ, మలకా రమణ, సిహెచ్.సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ఎంఎస్ఎన్‌లో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.ప్రశాంతిశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు ప్రభుత్వం కల్పించిన 29 అధికారాలు, విధులను సక్రమంగా అమలు చేయడం ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం చేయవచ్చని అన్నారు. గ్రామ సీమలే దేశాభివృద్ధికి పట్టుగొమ్మలని జాతిపిత గాంధీజీ పిలుపునిచ్చి, గ్రామాల అభివృద్ధే మన దేశాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ జోసెఫ్ స్టీఫెన్, విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ కె.హరిబాబు, డాక్టర్ ఎం.గోపి, విభాగ విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

29 నుంచి బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

తాడి శ్రీనివాసరావు

ధవళేశ్వరంలోని స్థానిక ఆల్కట్ గార్డెన్స్ నందు ఉన్న యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నందు బ్యూటీపార్లర్ మేనేజ్మెంట్ కోర్స్ నందు ఈనెల 29వ తేదీ నుండి 30 రోజులపాటు శిక్షణ తరగతులు శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ తాడి శ్రీనివా సరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులు ఉచిత భోజన, వసతి సౌకర్యం పూర్తిగా ఉచితమని తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు దిగివ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. 0883-2420242, 94404 14910, 96668 32144.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు ఎంపిడిఒ ఎస్. బుజ్జి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ విధులను మరింత బాధ్యతగా నిర్వహిస్తూ గ్రామములలో సేవలను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని బుధవారం రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కరుటూరి నరేంద్రబాబు ఆధ్వర్యంలో తాడిపర్రు పంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు, విధులు ఇవ్వకుండా పంచాయతీలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. దేశానికి వెన్నెముక లాంటి పంచాయతీ వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందంటూ రాష్ట్ర ప్రభుత్వం పై పలు విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో అక్కిన రత్నం, టిడిపి నాయకుడు గారపాటి సత్యనారాయణ, జనసేన నాయకుడు దుర్గా ప్రసాదు, జి.వెంకట చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

'గోరంట్ల' ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వేమగిరి లో బుధవారం రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్, వైసిపి నాయకుడు సూరపురెడ్డి జానకి రామయ్య టిడిపిలో చేరారు. ఆయనకు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలోని దేవి జనార్దనగర్, గొల్లల వీధి, పంచాయతీ వీధి, ముత్యాలమ్మ దిబ్బ, పల్లపు వీధులలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆయన కుమార్తె కంఠమనేని శిరీష సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదేవరపేటలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరిగెల అరుణకుమారి కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం అన్నదేవరపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రం దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పోసిన పటేల్, ఐ.బాబ్జీ, పి.నారాయణరావు, పి.వెంకటేశ్వరరావు, వి.శ్రీను, జి.సాయి బాబా తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

పదో తరగతి ఫలితాలు ఈ నెల 22న విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. **మామిడికుదురు** టెన్త్ ఫలితాల్లో మొగలికుదురుహైస్కూల్లో చదువుతున్న భారత్ నగర్ కి చెందిన విద్యార్థిని బొంతు హర్షిత 590/600మార్కులతో మండలంలో మొదటి స్థానంలో మరియు జిల్లాలో 5వ స్థానంలో నిలిచింది విద్యార్థిని హర్షిత, ఆమె తల్లికి ఎ పి షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం సత్కారించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూపతి మనోహర్ రాజు, ప్రధాన కార్యదర్శి కారుపల్లి కళ్యాణ్ బాబు, ఆర్థిక కార్యదర్శి నేల శ్రీనివాసరావు, మండల గౌరవ అధ్యక్షులు పెయ్యల వీర భద్రరావు, జిల్లా అధ్యక్షులు బత్తుల నకులరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, సాధనాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలు** పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల్లో విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో మండల స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత శాతం

నిడదవోలు జెడ్‌పి బాలికోన్నత పాఠశాల్లో విద్యార్థినులకు అభినందన

మొగలికుదురు హైస్కూల్ విద్యార్థిని హర్షిత, ఆమె తల్లికి సత్కారం

సాధించారని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. పద్మ తెలిపారు. ఇంగ్లీష్ మీడియం లో 88 శాతం, తెలుగు మీడియంతో కలిపి 84 శాతం మంది ఉత్తీర్ణత సాధించారన్నారు 153 మంది విద్యార్థినులకు గాను 128 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 91 మంది ప్రథమ స్థానం సాధించారన్నారు. పాఠశాల ప్రథమ స్థానం మరియు మండల స్థాయిలో రెండు మూడు స్థానాల్లో పాఠశాల విద్యార్థినులు అన్నిరెడ్డి. అఖిల :566/600, చినిమిల్లి. ఇనిష్య ప్రియ :563/600, 23 మందికి 500 మార్కులు పైనా సాధించారన్నారు విజయం సాధించిన విద్యార్థినులను, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు. **కడియం** గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుమార్తె వంగపండు ఉదయ రిషిత పది పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు 593 సాధించి మండలం లో టాపర్ గా నిలిచింది. స్థానికంగా ఒక ప్రయివేటు పాఠశాల్లో చదివిన రిషిత ప్రతిభ కనబర్చి ప్రశంసలు అందుకుంది.

పురందేశ్వరి, మద్దిపాటి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గోపాలపురం

కూటమి బలపరిచిన బిజెపి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం మండలంలో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో దుర్గేష్..

ప్రజాశక్తి-పెరవలి

కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్ బుధవారం నల్లాకులవారిపాలెం, పెరవలి గ్రామాల్లో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు పలువురు జనసేన, టిడిపిలో చేరారు.

నిడదవోలు ఎంఎల్ఎ ప్రచారం..

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు చివటం, చిలకపాడు గ్రామాలలో బుధవారం బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు జనసేన కార్యకర్తలకు శ్రీనివాస్ నాయుడు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీతానగరం మండలంలో జక్కంపూడి ..

ప్రజాశక్తి-సీతానగరం

మండలంలో బుధవారం చిన్న కొండేపూడి, సీతానగరం గ్రామాల్లో ఎంఎల్ఎ జక్కంపూడి రాజా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వంగలపూడి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సంబంధిత నాయకులతో కలిసి రాజా భార్య రాజశ్రీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాజా మాట్లాడుతూ నవరత్న పథకాలను పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా పేదలకు అందించామని తెలిపారు. మరోసారి వైసిపి ప్రభుత్వం రావాలని అందుకే ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని రాజా కోరారు. వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం మండలంలో మంత్రి వనిత..

ప్రజాశక్తి-గోపాలపురం

భీమోలు గ్రామం నుంచి రాష్ట్ర హోమ్ మంత్రి, నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి తానేటి వనిత బుధవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ అందించామన్నారు. అనంతరం మండలంలో రాంపాలెం, గంగోలు, హుకుంపేట, గోపవరం, సగ్గొండ గ్రామాల్లో ఆమె పర్యటించారు.

పేపరు మిల్లు యాజమాన్యం నిరంకుశత్వం

(మొదటి పేజీ నుంచి)

అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా...

అవినీతి, అక్రమాలకు ఎపి పేపర్ మల్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. 2019లో అప్పటి గుర్తింపు సంఘంతో జరిగిన 12(3) ఒప్పందంలో కాంట్రాక్టు కార్మికులను 54 మందిని సీనియారిటీ ఆధారంగా ఇన్ ప్లాంట్ ట్రైనీలుగా తీసుకోవడానికి, అదే విధంగా 55 మందిని బదిలీలుగా తీసుకోవడానికి, కొర్ విభాగాల్లో 55 ఖాళీలను కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేయడానికి ఒప్పందం జరిగింది. గత గుర్తింపు సంఘం కాలపరిమితి 2019లో ముగిసింది. ఈ నేపథ్యంలో 2020 జనవరి, ఫిబ్రవరిలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రక్రియ ప్రారంభించినా కోవిడ్ వ్యాప్తిని సాకుగా చూపి ఎన్నికలు జరగకుండా హై కోర్టును ఆశ్రయించారు. ఈ సాకు చూపి మూడేళ్లుగా ఎన్నికలు నిర్వహించడంలేదు. ఈ కాలంలో పరంపర పరంపర-1 పేరుతో పర్మినెంట్ కార్మికులు దాదాపు 60 మందిని ఏడాది, రెండేళ్ళ సర్వీస్ ఉన్న వారిని రాజీనామా చేయించారు. వారి స్థానంలో ప్రైవేట్ వ్యక్తులకు పోస్టులను కట్టబెట్టారు. ఒక్కొక్క పోస్టు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల చొప్పున విక్రయించారనే ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగులు రాజీనామా చేస్తే తాము వదులుకున్న సర్వీస్ కాలానికి యాజమాన్యం ఎలాంటి పరిహారం ఇవ్వటం లేదు. దాదాపు 150 పోస్టులు అమ్మేసినట్లు ప్రచారం జరిగింది. కార్మిక సంఘాలకు నిబంధనలకు అనుగుణంగా సభ్యత్వం లేదని కావున సంఘాలను రద్దు చేయాలంటూ కార్మికశాఖను ఆశ్రయించగా చుక్కెదురైంది. గడిచిన నాలుగేళ్లలో 42 సమావేశాలు జరుగగా ఏ ఒక్క సమావేశంలోనూ యాజమాన్యం కార్మిక సంఘాల డిమాండ్‌లను పట్టించుకున్న దాఖలాలు లేవు.

స్పందించని వైసిపి, కూటమి పార్టీలు

22 రోజులుగా సమ్మె జరుగుతున్నప్పటికీ అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కూటమి అభ్యర్థులు ఎవరూ పేపరు మిల్లు కార్మికులకు మద్దతు తెలపలేదు. టిడిపి అభ్యర్థి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఎపి పేపరు మిల్లులో పనిచేసే కార్మికులు రాజమహేంద్రవరం నగరం, రూరల్, రాజానగరం నియోజక వర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను తలకిందులు చేయగల శక్తి ఉంది. గతంలో ఇక్కడ కార్మిక సంఘాలలో కీలకంగా పనిచేసిన వారు సైతం క్రియాశీల రాజకీయాల్లోనూ రాణించారు. అటువంటి పోరాట చరిత్ర పేపరు మిల్లు కార్మికుల సొంతం. కార్మికుల ఆందోళనలకు సిపిఎం, సిపిఐతో పాటు కాంగ్రెస్ పార్టీలు మాత్రమే మద్దతుగా నిలిచాయి.

అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

ఎపి పేపరు మిల్లు ప్రకటించిన లాకౌట్ చట్టవ్యతిరేకం. వెంటనే దీన్ని ఎత్తివేయాలి. కార్మికులు చట్టబద్ధంగా సమ్మెను చేస్తున్నారు. 22 రోజులుగా సమ్మెలో ఉన్నా యాజమాన్యంలో సరైన స్పందన లేదు. ఉన్నతాధికారులు చర్చలకు పిలిచినా యాజమాన్యం పట్టనట్టు వ్యవహరిస్తుంది. నేడు చర్చలకు హాజరైనప్పటికీ పరిష్కార మార్గం చూపలేదు. చట్టబద్ధంగా వేతనాలు పెంచాలి. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. సమ్మెను పరిష్కరించాలి.

- టి. అరుణ్ సిపిఎం జిల్లా కార్యదర్శి

ఆత్రేయపురంలో 1,800 టన్నుల ధాన్యం కొనుగోలు

'ప్రజాశక్తి' కథనానికి జెసి వివరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురం మండలంలోని రైతు భరోసా కేంద్రాల నుంచి 1,800.28 టన్నుల ధాన్యాన్ని 199 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామని జెసి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాశక్తి దినపత్రికలో ధాన్యం పట్టేదెవరు గోనెసంచులేవి? అనే వార్తకు ఆయన స్పందించి ఈ వివరణ ఇచ్చారు. ఆత్రేయపురం మండలంలో ఆర్‌బికెల్లో బుధవారం నాటికి 92,550 గోనె సంచులు ఉన్నాయన్నారు. అంకంపాలెం ఆర్‌బికెలో 15,285 సంచులను ఏర్పాటు చేశామని తెలిపారు.

తాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ ఎస్.బుజ్జి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నదున తీసుకోవలసిన జాగ్రత్తలు, తాగునీరు సరఫరా నీటి వాడకంలో పొదుపు పాటించుట, తాగునీరు వృథా చేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించుట మరియు ఎన్నికల నిర్వహణ ఏర్పాటుపై తదితర అంశాలపై చర్చించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మండల కేంద్రంలో ఉన్న 33 కెవిలైన్ మరమ్మతులు, ట్రీ కటింగ్ నిమిత్తం ఐ.పోలవరం మండలంలో పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మోకా రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గుత్తెనదీవి, జి.మూలపొలం, గోగుల్లంక, జి.వేమవరం, ఎదుర్లంక, పాతఇంజరం, కొమరగిరి, మురమళ్ల, పశువుల్లంక, ఐ.పోలవరం కేశనకుర్రు, తిళ్లకుప్ప, టి.కొత్తపల్లి గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఆయన తెలిపారు.

ఘనంగా వెంకన్న పుష్పోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా 7 రోజు స్వామి వారి పుష్పోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి పవళింపు సేవ జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు అలరింపజేశాయి ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, గ్రామ సర్పంచ్ పోచిరాజు బాబూరావు గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

రీజెన్సీ స్కూల్ టాపర్స్‌కు ఆర్‌ఎఒ సత్కారం

ప్రజాశక్తి - యానాం

2023 - 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన రీజెన్సీ విద్యార్థులు ఎస్.ఆదర్శవర్మ(586), టి.హర్షిత (583), కె.చరిష్మా(582)లను ఆర్‌ఎఒ మునిస్వామి సత్కరించారు. స్కూల్ హెచ్‌ఎం ప్రసాదరావు విద్యార్థులతో కలిసి ఆర్‌ఎఒ మునిస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రీజెన్సీ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరించిన మునిస్వామి

ఇంద్రపాలెంలో పిల్లి దంపతుల ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ మండలం ఇంద్రపాలెంలో మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన కాకినాడ పార్లమెంట్, కాకినాడ రూరల్ నియోజకవర్గాల అభ్యర్థులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పంతం నానాజీలను గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారంలో పిల్లి దంపతులు

ఎస్ఇబి దాడుల్లో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - దేవరపల్లి

ఎస్ఇబి స్టేషన్ దేవరపల్లి పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో గౌరిపట్నం గ్రామంలో 17 మద్యం సీసాలతో ఇద్దరు వ్యక్తులను, నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలో 18 మద్యం సీసాల తో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. ఈ దాడులలో సిఐ కెవి.స్వామి, ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

యావన్మందికి తెలియజేయునది ఏమనగా, **శ్రీమతి యాదగని మంగాతాయి, భర్త: రామారావు,** వెలగతోడు గ్రామం, మండపేట మండలం, నాకు కె.గంగవరం మండలం, కుందూరు గ్రామంలో **ఆర్.ఎస్. నెం. 68/2** కి సంబంధించిన **దాక్యుమెంట్ నెం. 2454/1995 & 2553/1979** కి సంబంధించిన దస్తావేజులు కుందూరు గ్రామ V.R.O. వద్దకు రీసర్వే చేయుటకు దివి. 12-04-2024 న తీసిన తీసుకొని వెళ్ళుచుండగా కుందూరు గ్రామ పరిసర ప్రాంతంలో పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక **దాక్యుమెంట్ నెం. 2454/1995 & 2553/1979** కి సంబంధించిన దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

వెలగతోడు, తేది: 23-04-2024

యాదగని మంగాతాయి, భర్త: రామారావు
వెలగతోడు, మండపేట మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9449120532

10వ తరగతి విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవమ్ త్రివర్ణ హైస్కూల్లో 2022-23 విద్యా సంవత్సరంలో 500 మార్కులుపైగా సాధించిన మొదటి 10 మంది విద్యార్థులకు ఘన సత్కారం నిర్వహించారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య దీపక్ చేతుల మీదుగా విద్యార్థులను సత్కరించారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి త్రివర్ణ స్కూల్ కరస్పాండెంట్ తోటకూర వెంకటేశ్వర రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా అత్యున్నతమైన విద్యను అందించడంలో విజయవంతంగా ముందుకు సాగుతున్న త్రివర్ణ హైస్కూల్ విశిష్టతను కొనియాడారు. అంతేకాకుండా త్రివర్ణలో విద్య అంటే భవిష్యత్తులో బంగారు బాట అని ఎంతో సంతోషంతో తన భావాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆట పాటలతో, క్రీడలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రసాదరావు, తోటకూర శ్రీను, మలకల చంటిబాబు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న హైస్కూల్ కరస్పాండెంట్

25 నుంచి దేశభక్తి గీతాల శిక్షణా కేంద్రం

ప్రజాశక్తి - యానాం

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి 28 వరకు దేశభక్తి గీతాలు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జెవివి కోశాధికారి కెవివి.సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన భవనంలో జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు, జెవివి కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి ప్రారంభిస్తారన్నారు. గౌరవ అధ్యక్షులు దాట్ల దేవదానం రాజు, అధ్యక్షులు అనాల వీరభద్రరావు, కాశీ కరుణ, సమత కన్వీనర్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

వాలంటీర్ల రాజీనామాలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మండలంలో నాగులపల్లి, కొత్తపల్లి, ఇసుకపల్లి, పొన్నాడ గ్రామాలకు చెందిన 10 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారని ఎంపిడిఒ నారాయణ తెలిపారు.

అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పు గోదావరి జిల్లాకు సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తున్న కె.బాలసుబ్రమణ్యం, కమల్ కాంత్ సరోజ్ ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు స్థానిక కాటన్ గెస్ట్ హౌస్‌లో అందుబాటులో ఉంటామని ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ధవళేశ్వరం కాటన్ అతిథి గృహంలో ఏప్రియల్ 25 నుంచి మే 12 వరకు సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ కె.బాలసుబ్రమణ్యం, ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు కమల్ కాంత్ సరోజ్ అందుబాటులో ఉండి విజ్ఞప్తులను స్వీకరిస్తామని తెలిపారు.

PUBLICATION

IN THE COURT OF THE HON'BLE II ADDL DIST COURT : Dr. B. R. AMBEDKAR KONASEEMA DIST: AMALAPURAM
EP No.1314 of 2019 In AC No: 66 of 2012

Between:
Shriram Transport Finance Co., Ltd.
Amalapuram Branch, rep by its GPA holder
B.Srinivas Reddy, Amalapuram ...D Hr.
Vs
A.Satti Babu & another ...J.Drs
Sub: **2nd JDr: K.Ganeswara Rao,** S/o. Satyanarayana, D.No.2-100, Mogallikoduru, Mamidikuduru-533 247

The above named D Hr company has instituted the above EP against you, and the same stands posted to **09-05-2024** at 10.30 A M for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any,failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court//
V.R.Vidya Sankaram (VRVS)
Amalapuram Advocate, Amalapuram
Dt.25-04-2024 98492 93793

సర్టిఫికెట్స్ పడిపోయినవి

ది. 18-04-2024న సానబోయిన నాగదుర్గ, తండ్రి: దేవానందరావు, తానేలంక పంచాయితీ, వడ్డిగూడెం గ్రామం, ముమ్మిడివరం మండలానికి చెందిన నేను 2011లో 10వ తరగతి పూర్తి చేసియున్నాను. ఇటీవల నా ఒరిజినల్ ఎస్ఎస్‌సి మార్కు లిస్టు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్స్, కండక్ట్ మరియు స్టడీ సర్టిఫికెట్స్‌ను జిరాక్స్ నిమిత్తము ఇంటి వద్ద నుండి ఆటోలో ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్టు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, కండక్ట్ మరియు స్టడీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టుల కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

సానబోయిన నాగదుర్గ
తండ్రి: దేవానందరావు, వడ్డిగూడెం,
డోర్ నెంబర్: 8-11, తానేలంక, ముమ్మిడివరం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 90107975967

ఎన్నికల విధుల్లో మినహాయింపుపై వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్నికల విధుల్లో కొందరు ఉద్యోగులకు మినహాయింపు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలతకు వినతిపత్రం అందించినట్లు ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.ఉదయబ్రహ్మం తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం వికలాంగులు, పాలిచ్చు తల్లులు, దీర్ఘకాలిక రోగాల బారిన పడ్డ ఉద్యోగులకు మానవతా దృక్పథంలో మినహాయింపును ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. మహిళలకు వారి స్వంత మండలాల్లోనే విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిలీవింగ్ సెంటర్ల వద్ద తగిన సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎన్నికల అనంతరం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మెటీరియల్ స్వీకరణ వద్ద జాప్యాన్ని నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ గౌరవాధ్యక్షుడు వరుల అప్పయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.O.P. 81/2023

మధ్య:
బాకి త్రివేణి, వగైరాలు -పిటీషనర్లు
AND
బాకి గీతా గాయిత్రి -రెస్పాండెంటు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, బాకి త్రివేణి గారు వారిని ఇందులోని 3 మరియు 4 మైనరు పిటిషనర్లుకు గార్డియన్‌గా నియమించి వారి ఆస్తులను మైనర్ల ప్రయోజనార్థం అమ్ముటకు పర్మిషన్ ఇప్పించమని కోరి ప్రార్థించుచూ GOP 81/2023 గా పిటీషను దాఖలు చేసినారు. ఎవ్వరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న **ది. 02-5-2024 ఉదయం 10.30 నిమిషములకు** కాకినాడ 6వ జిల్లా కోర్టులో హాజరు అయి తెలుపవచ్చును. లేనిచో ఏ అభ్యంతరములు లేనట్లుగా పరిష్కరించబడునని తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు

1వ ప్రతి: కాకినాడ జిల్లా, కాకినాడ సబ్‌రిజిష్ట్రీ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నెం. 259/1, బ్లాక్ నెం. 23, వార్డు నెం. 4లో డోర్ నెం. 23-2-3/1లో తాటియాకుల ఇల్లు, అందలి 79.54 చ॥గ॥లు లేదా 66.05 చ॥మీ॥లు తాటియాకుల ఇల్లు దిగువ సరిహద్దుల మధ్య,
తూర్పు: మానుకొండ సూరిరెడ్డి గారి గోడ. **పడమర:** బాకి గీత గాయత్రి మరియు సుందరి గారి వాటా. **దక్షిణం:** సరగడ గృహలక్ష్మి గారి ఇల్లు. **ఉత్తరం:** బాకి సూరిబాబు గారి ఇల్లు.

2వ ప్రతి: 12.75 చ॥గ॥లు.
తూర్పు: 1వ ప్రతిలోని ఇల్లు మరియు స్థలం. **పడమర:** మున్సిపాలిటీ రోడ్డు. **దక్షిణం:** బాకి గీత గాయత్రి మరియు సుందరి గారి ఇల్లు. **ఉత్తరం:** జి.యర్రయమ్మ గారి ఇల్లు.

సమస్త యీజిమెంటు హక్కులతో సర్వం సహా.

వై.శ్రీరాములు
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
24-4-2024 సెల్: 9701857162

పిఠాపురం మెజారిటీపై బెట్టింగ్‌లు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

పిఠాపురం నియోజకవర్గంలో గెలుపు, ఓటమిలతోపాటు, మెజారిటీపై బెట్టింగులు జోరందుకుంటున్నాయి. కొందరు జూదరులు మండలాల వారీగా మెజారిటీపై పందేలకు సిద్ధం చేస్తున్నారు. పిఠాపురంలో జనసేన నుంచి పవన్ కళ్యాణ్, వైసిపి నుంచి వంగా గీత మధ్య ప్రధాన పోటీ ఉన్న నేపథ్యంలో గెలుపుపై ఎవరి అంచనాలు వారికి ఉన్నాయి. ఎంఎల్ఎగా గెలుపు, ఓటమిలపై బెట్టింగులు కాయడం మామూలే..కానీ ప్రస్తుతం మండలాల వారీగా, గ్రామాల వారీగా ఏ పార్టీకి ఎంత మెజార్టీ వస్తుంది అన్న దానిపై జూదరులు బెట్టింగులు కాస్తున్నట్లు సమాచారం. ఇంకా ఎన్నికలకు 20 రోజులు పైనే సమయం ఉండడంతో అందరి కళ్ళు పిఠాపురం పైనే ఉన్నాయి. మండలంలో గ్రామాల వారీగా ఏ పార్టీకి ఎంత మెజార్టీ వస్తుంది దానిపై జూదరులు సర్వేలు చేయించుకుని పందాలకు రెడీ అవుతున్నారు. ఇదిలావుంటే, ఏ పార్టీకి గెలిచిన మెజార్టీ పదివేల లోపే ఉంటుందని మరికొందరు బెట్టింగులు కాస్తున్నారు. క్రికెట్ ఓవర్‌కి ఎన్ని రన్స్ కొడతారు? బాలుకి 6. లేదా 4 అనే దానిపై పందాలు కాయడం జరుగుతోంది. ప్రస్తుతం పందేలు కొంత పుంతలు తొక్కుతున్నాయి. గ్రామాల వారీగా, లేదా మండలాల వారీగా నియోజకవర్గం వారీగా మెజార్టీలపై పందాలు కాసుకోవడం విశేషం. ఈ పందేలకు సామాన్యులు సైతం పై అంటున్న పరిస్థితులు నెలకున్నాయి. జనసేన, వైసిపిల మధ్య నెలకున్న ప్రధాన పోటీని జూదరులు తమకు అనుకూలంగా మలుచుకుని సామాన్యుల కుటుంబాలను గుల్ల చేసేందుకు సిద్ధపడుతున్నారు. దీనిపై ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బెట్టింగులను నిలువరించాలని పలువురు కోరుతున్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
H.M.O.P. No. 183/2023

Between:
Podugu Srinu, S/o. Nageswara Rao, Hindu, aged 37 years, Business, D.No. 2-177, S.C. Street, Gadala, E.G.Dist., ***...Petitioner***
AND
Podugu Roopa @ Somaji Roopa, W/o. Podugu Srinu, D/o. Somaji Veeramani, Hindu, aged 31 years, House wife, Opp. RCB Flower Market, Beside Tea Time Street, Sarpavaram Village, Kakinada Rural. ***...Respondent***

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-5-2024 సం॥ర తేదీ ఉదయం 10.30 ని॥ లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పిటిషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.వి.కె.రమేష్
డి.వాణి రమేష్
రాజమండ్రి 25-4-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

ప్రకటన
మహారాజశ్రీ నిడదవోలు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 3/2019

Between:
1. శ్రీమతి అయినపర్తి సత్తెమ్మ -వాది
Vs
1. శ్రీ అయినపర్తి బొజ్జయ్య వగైరా -ప్రతివాదు

రెండవ ప్రతివాది: శ్రీమతి చింతపర్తి కృపమ్మ, W/o. భాస్కరరావు, వయస్సు 46 సం॥లు, డో.నెం. 2-16, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం.

పై నంబరు దావాలో రెండవ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్సు పంపిస్తున్ననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు సమన్సు త్రిప్పి పంపుట జరుగుచున్నందున శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, పై నంబరు దావా ది. 26-04-2024న పైన తెలిపిన కోర్టులో వాయిదా అయి ఉన్నది. కావున రెండవ ప్రతివాది అయిన మీరు **ది. 26-04-2024 శుక్రవారం ఉదయం 10.00 గంటలకు** శ్రీ కోర్టు వారి యెదుట హాజరు కావలయును. మీరు స్వయముగా గానీ, మీ తరపున వకీలు గారి ద్వారా గాని హాజరు కావలయును. లేనియెడల పై నంబరు దావాలో మీ పరోక్షముగా దావా ఫలితము నిర్ణయించబడును అని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

వాది తరపు న్యాయవాది
M.S.R.PRASAD, Cell: 9440883587
M.RAVI KUMAR, Cell: 9848207222
Advocates, Nidadavolu

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దివ్య

యనమల దివ్య విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - కోటనందూరు

టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య బుధవారం కోటనందూరులో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపగడపకు వెళ్లి టిడిపి ప్రభుత్వ పాలనలో అమలు చేసే మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను వింటూ ముందుకు సాగారు. తనకు ఒక అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాడి రాజుబాబు, దంతులూరి చిరంజీవిరాజు, యనమల రాజేష్, గంట అమ్మాజీ, బోడపాటి సత్యనారాయణ, పెంటకోట భాస్కర్,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్ఒ సీతారామారావు

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ అవగాహన సదస్సు జరిగింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వీప్ లక్ష్య సాధనపై ఎంసిసి కన్వీనర్ ఎం.ఉషారాణి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆర్ఒ జె.సీతారామారావు పాల్గొని మాట్లాడారు. 2019లో జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సకటున 79.77 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. జాతీయస్థాయిలో సగటున 69 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలలో 83 శాతంపైగా పోలింగ్ నమోదయ్యేందుకు ఓటర్లలో అవగాహన పెంచాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ఓటర్లలో అవగాహన పెంచవలసి ఉందన్నారు. అనంతరం మండల పరిధిలోని జి రాగంపేట వరకు ఓటర్లలో అవగాహన పెంచేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆర్ఒ సీతారామారావు, ఎంపిడిఒ ఉషారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎన్.సత్యనారాయణమూర్తి, జగన్నాథం, డిటి భానుకుమార్, పంచాయితీల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

26న కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 26 వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండాలోని రెండు అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని కోరారు.

40 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మున్సిపాలిటీ పరిధిలో 40 మంది వార్డు వాలంటీర్లు బుధవారం సామూహికంగా రాజీనామాలు చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ జె రామారావుకు వారు రాజీనామా పత్రాలను అందజేశారు.

రూ.3.50 లక్షల నగదు సీజ్

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మెహర్ కాంప్లెక్స్, ఉండూరు రోడ్డు చెక్ పోస్టుల వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు రూ.3.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నగదును తరలిస్తున్నందున పలువురి నుంచి నగదు సీజ్ చేసి పెద్దాపురం ఎన్నికల అధికారి కార్యాలయానికి అధికారులు తరలించారు.

గ్రామాల్లో పంచాయతీలే కీలకం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ అన్నారు. బుధవారం అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ 1993 ఏప్రిల్ 24 నుండి దేశవ్యాప్తంగా అమలుల్లోకి వచ్చిందన్నారు. నాటి నుంచి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం పంచాయతీలను స్వయం ప్రతిపత్తి గల సంస్థలుగా గుర్తించినా ఆ దిశగా పలు రాష్ట్రాలలో చర్యలు శూన్యమని అన్నారు. 73 వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేసి ఆ సంఘాలు ఇచ్చిన సూచనలను అమలు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయడం లేదని, ఒకవేళ ఏర్పాటు చేసినా వాటి సిఫార్సులను పట్టించుకోవడంలేదని అన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులను కూడా పంచాయతీరాజ్ సంస్థలకు కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్ళిస్తున్నాయని అన్నారు. 29 అంశాలను పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించాల్సి ఉన్నా అవి కాగితాలకే పరిమితం అయ్యాయని అన్నారు. రోజు రోజుకి పంచాయతీరాజ్ సంస్థలు ఆర్థిక లేమితో ఉనికిని కోల్పోతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీరాజ్ సంస్థలను ఆర్థికంగా పటిష్టం చేయడానికి, 29 అంశాలను బదిలీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజా, రాఘవరావు, ఎస్.శ్రీ నగేష్, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

విశ్రాంత కార్మికులకు పింఛను ఇవ్వాలి

ప్రజాశక్తి - కాకినాడ

కర్మాగారాల్లో అరవై ఏళ్ల వరకు పనిచేసి విశ్రాంతి పొందిన కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్ కింద రూ.3 వేలు ఇవ్వాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. కర్మాగారాల్లో 60 ఏళ్ల వరకూ పనిచేసిన వారికి ప్రావిడెంట్ ఫండ్ నుంచి కేవలం రూ.వెయ్యి మాత్రమే వస్తుందన్నారు. పిఎఫ్ పింఛన్ తీసుకునే వారికి ప్రభుత్వ సామాజిక పింఛన్ పొందే అర్హత లేదని అర్జీలను తిరస్కరించడం వల్ల వృద్ధాప్యంలో కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్మికుల మనోవేదనను అర్థం చేసుకుని వారికి పింఛన్‌ను ఇచ్చేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

అంతర్జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల సమస్యలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బుధవారం స్థానిక రామారావుపేటలోని వినియోగదారుల సంఘ కార్యాలయంలో బహుమతులు అందజేశారు. వినియోగ దారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్య నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ బహుమతి ప్రధానోత్సవ సభలో పెద్దాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. సంఘ అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలపై విద్యార్థి దశ నుంచి అవగాహన పెంచేందుకు పాఠశాల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామన్నారు. వీరిలో విజేతలు జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ వినియోగదారుల సంఘ కన్వీనర్ జాన్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతకు నగదు బహుమతిని అందిస్తున్న నిర్వాహకులు

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది వరకూ వైద్య సేవలు అందుకున్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ తెలిపారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తమ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమేరు గ్రామ సర్పంచ్ తుమ్మల నాని, గ్రామ పెద్దలు తుమ్మల బుల్లయ్య, డాక్టర్ సిహెచ్.శ్వేత, డాక్టర్ సిహెచ్.గంగ రామయ్య, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ పి.ప్రశాంతి, అంజు అబ్రహం, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్యులతో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న రీజనల్ మేనేజర్

ఎస్‌బిఐ కరప శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - కరప

కరప గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిని రీజనల్ మేనేజర్ తపోధన్ దహేరి, బ్రాంచ్ మేనేజర్ వికాస్ పాల్‌తో కలిసి ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో 1438వ శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. మండలంలో వేళంగితోపాటు, కరప రెండో బ్రాంచ్ అన్నారు. అతి తక్కువ వడ్డీ రేటుతో బంగారు రుణాలు, వ్యవసాయదారులకు వ్యవసాయ పనులు నిమిత్తం బంగారంపై అతి తక్కువ వడ్డీతో రుణాలు, హోం, కార్, బిజినెస్ లోన్స్ ఇస్తామన్నారు. కొన్ని రోజుల్లోనే ఎటిఎం, డిపాజిట్ మిషన్‌లను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ ఎంవి ఎల్.కామేశ్వరి, చీఫ్ మేనేజర్ సాయిరామప్రసాద్, సాయి సర్వోత్తమ్, మాధవ్, రంజాన్, దత్త పాల్గొన్నారు.

ఆదిత్య ప్రొఫెసర్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య ఫార్మసీ కాలేజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్న సమిదల నాగేశ్వర రావు జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి తెలిపారు. డాక్టర్ కె.రవిశంకర్ నేతృత్వంలో నాగేశ్వరరావు సమర్పించిన ఫైటో కెమికల్ అండ్ ఫార్మకోలాజికల్ ఇన్వెస్టిగేషన్స్ ఆఫ్ ఒరిగానుం మజోరేనా అండ్ నిమ్ ఫాయిడ్స్ హైడ్రోఫిల్ల అనే అంశంపై సమర్పించిన థీసిస్‌కి డాక్టరేట్ లభించిందన్నారు. నాగేశ్వర రావు తన జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, ప్రిన్సిపల్ కె.రవిశంకర్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

తాగునీటిని అందిస్తున్న కమిషనర్ రామారావు

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటి పరిధిలో రెండు చోట్ల చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు గురువారం ప్రారంభించారు. ఈ ఏడాది వేసవి తాపం తీవ్రస్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు స్థానిక బళ్ళ మార్కెట్, బ్రౌన్ పేట సెంటర్‌లలో తాగునీటిని పాదచారులకు పంపిణీ చేశారు. వేసవి అన్ని రోజులపాటు ఈ చలివేంద్రాలను పాదచారులు వినియోగించు కోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహారాణి సత్రం వద్ద మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి సత్రం వద్ద బుధవారం సత్రం కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ జగన్మోహన్ శ్రీనివాస్ మాట్లాడుతూ వార్షిక సాంప్రదాయంలో భాగంగా ఈ చలివేంద్రం ప్రారంభించామన్నారు. మండుతున్న ఎండల నేపథ్యంలో రహదారుల్లో ప్రయాణించే ప్రయాణికులు, పాదచారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మరింతగా దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నక్కా రాజబాబు, సిహెచ్.కుమార్, రావాడ దుర్గాప్రసాద్, సత్రం సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగను పంపిణీ చేస్తున్న ఇఒ

సేవ చేయడంలోనే జీవన సాఫల్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ప్రజలకు సేవ చేయ డంలో జీవన సాఫల్యం చేకూరు తుందని విశ్రాంత తహశీల్దార్ రేలంగి బాపిరాజు అన్నారు. బుధ వారం సర్పవరం జంక్షన్‌లో రేలంగి బాపిరాజు సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సంపద అంతా అందరికీ వర్తిస్తుందన్నారు. స్వార్థ చింతనతో లోకంలో ఉండే భోగభాగ్యాలు అన్నీ తనకే చెందాలని ఆశించరాదని అన్నారు. తన సంపాదనలో కొంత భాగాన్ని తోటి మానవుల సుఖసంతోషాల కోసం, మూగజీవుల పరిరక్షణ కోసం కేటాయించే త్యాగ గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.రత్నప్రసాద్, రాఘవ రావు, చింతపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు అందిస్తున్న నిర్వాహకులు

పోస్టల్ బ్యాలెట్ జారీ పనుల పూర్తి

రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఎన్నికల సిబ్బందికి ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ కి సంబంధించిన పనులను పూర్తి చేశామని కలెక్టర్ మాధవీలత అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్, అత్యవసర సేవలు అందించే వారికి , 85 ప్లస్, వికలాంగ ఓటర్లు కోసం హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వర్తించడం కోసం క్షేత్ర స్థాయిలో చేపట్టవలసిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. హోమ్ ఓటింగ్ సంబంధించిన రూట్ మ్యాప్ ను ముందస్తుగా రాజకీయ పార్టీలకు తెలియజేస్తామన్నారు. అత్యవసర సేవలు అందించే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం వివరాలు తీసుకున్నామని అన్నారు ఏప్రిల్ 25వ తేదీతో నామినేషన్ స్వీకరణ పూర్తి చేసి, ఏప్రిల్ 29వ తేదీ నాటికి పోటీలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత వస్తుందన్నారు. అందుకు అనుగుణంగా బ్యాలెట్ ప్రక్రియ, వారికి కేటాయించిన గుర్తులు సంభందిత సమాచారం ఆయా రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారని, ఆ సమాచారం రాజకీయ పార్టీలకు తెలియ చేస్తారని తెలిపారు. పిఒ, ఒపివోలకు రెండోవ శిక్షణ కార్యక్రమం ఈనెల 27 న నిర్వహిస్తున్నట్లు మాధవీలత తెలిపారు. ఆ రోజు ఎన్నికల సిబ్బందికి నియోజక వర్గాలకు కేటాయిస్తామన్నారు. తదుపరి మే 11, 12 తేదీల్లో ఏ పోలింగ్ కేంద్రాల కేటాయిస్తామన్నారు. మే 1, 2 వ తేదీల్లో ఇవిఎమ్‌ల రెండో విడత ర్యాండమైజేషన్ చేపడతామన్నారు అనంతరం సిబ్బందికి పోలింగ్ కేంద్రాల ను ర్యాండమై జెషన్ ద్వారా కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, డిఆర్ఒ జి.నరసింహులు, రాజకీయా పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ కె.శ్రీనివాస్, బిజెపి జి. వెంకట్రావు, సిపిఎం ఎస్ఎస్.మూర్తి, టిడిపి సిహెచ్.మణి కష్ణ, వైసిపి జి. భరత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

దాతలకు చిత్రపటం అందిస్తున్న సిబ్బంది

బాల బాలాజీ నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు బుధవారం దాత విరాళం అందజేశారు. పాశర్లపూడి బాడవ వాసులు ఆకుల రామకష్ణ జ్ఞాపకార్థం వారి తల్లి తండ్రులు ఆకుల స్వామి నాయుడు, పద్మ దంపతులు ప్రతి ఏటా ఏప్రిల్ 28వ తేదీన అన్నదానము జరిపించు నిమిత్తం రూ.22,720 అన్నదాన ట్రస్ట్ నకు విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాతదంపతులకు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదం అందజేశారన్నారు.

రామకృష్ణను అభినందిస్తున్న రమణారావు

రక్తదాత రామకృష్ణకు పలువురి అభినందన

ప్రజాశక్తి-అమలాపురం

37 సార్లు రక్తదానం చేసి పలువురి ప్రశంసలు పొందాడు. ఆ యువకుడు. అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన ములపర్తి రామకృష్ణ తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆధ్వర్యంలో బుద్ధాల నాగరత్నం బ్లడ్ బ్యాంక్ సెంటర్ లో 37 వ సారి రక్తదానం ఇచ్చాడు. ఈ సందర్భంగా రమణారావు తో పాటు పలువురు రామకృష్ణను అభినందించారు.

హోసన్న ప్రార్థన మందిరం ప్రారంభం

అమలాపురంలో బుధవారం నూతనంగా నిర్మించిన హోసన్నా ప్రార్థన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ వైసిపి నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు ప్రేమ, జాలి దయాగుణం కలిగి జీవించి క్రీస్తు బోధనలు నెరవేర్చాలని అన్నారు.

ఉపాధి కార్మికులకు ఒఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామ పంచాయతీ ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపిడిఒ నాతి బుజ్జి పరిశీలించారు. అనంతరం ప్రస్తుత వాతావరణ పరిస్థితుల రీత్యా డగాల్పులు తగలకుండా తీసుకోవలసిన జాగ్రతలు గురించి వివరించారు.ఉపాధి హామీ పనుల వేతన దారులకు వడదెబ్బకు గురి అవ్వకుండా ఎఎన్ఎంలతో ఒఆర్ఎస్ఎల్ పాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఓటర్లకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామ పంచాయతీ బుధవారం తహశీల్దార్ మరియు కొవ్వూరు నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి ఎం.సావిత్రి, ఎంపిడిఒ నాతి బుజ్జి కలిసి సంయుక్తంగా స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారులుగా ఓటర్లను చైతన్యవంతం చేయడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ, విఆర్ఒలు, బిఎల్ఒలు మరియు ఓటర్లు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామి ఆలయం మూసివేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

కేంద్ర పురా వస్తుశాఖ ఆదేశాలతో బుధవారం భీమేశ్వర స్వామి గర్భాలయాన్ని మూసివేశారు. భీమేశ్వర స్వామి శివలింగం మరమ్మతు పనులను నిర్వహించేందుకు గర్భాలయం మూసి ఉంచుతారు. అయితే యాత్రికుల సౌకర్యార్థం స్వామి వారికి నిర్వహించు కార్యక్రమాలు అన్నీ యథావిధిగా నిర్వహించారు. ఉదయం 10:39 గంటలకు కళావాహన నిర్వహించి చీకటి కోణం ఎదురుగా గల నంది మంటపంలో ఏర్పాటు చేసిన మంటపంలో స్వామి వార్ల అమ్మ వార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పూజలు నిర్వహించే ఏర్పాటు చేశారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు స్వామి వారి ఆర్జితసేవలు అన్ని నంది మండపం వద్ద ఉన్న స్వామి, అమ్మ వార్లకు మాత్రమే నిర్వహిస్తారని ఈ విషయాన్ని యాత్రికులు గమనించాలని ఆలయ ఇఒ పి. తారకేశ్వరరావు తెలిపారు.

ఆలమూరులో 'మేము సైతం.. రాష్ట్రం కోసం' ప్రారంభం

ప్రజాశక్తి-ఆలమూరు

తెలుగు ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో "మేము సైతం - రాష్ట్రం కోసం" ఆలమూరు మండల కేంద్రంలోని ఎర్రకాలనీలో టిడిపి నియోజకవర్గ యువనేత బండారు సంజీవ్, ప్రొఫెషనల్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ పొడపాటి తేజస్విని, స్టేట్ ప్రొఫెషనల్ వింగ్ జనరల్ సెక్రెటరీ కొండయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం రావలసిన ఆవశ్యకతను వివరించారు. అలాగే అమలు చేయబోయే పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్ సీతారామరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ బి.ఎస్.వి.ఎస్.రమేష్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు, దండంగి మమత, నాయకులు పాల్గొన్నారు

'సి-విజిల్' ఫిర్యాదులపై వివరణ

ప్రజాశక్తి-అమలాపురం

త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా పౌరులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం ఈ నెల 23 వ తేదీన 6 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో 5 ఫిర్యాదులను వంద నిమిషాల్లోపు పరిష్కరించామన్నారు. ఒక ఫిర్యాదును వంద నిమిషాలు పైబడిన తరువాత పరిష్కరించామన్నారు. సి విజిల్ యాప్ ద్వారా గత నెల 16 వ తేదీ నుంచి ఈనెల 23 వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి 480 ఫిర్యాదులు రాగా వాటిలో 94 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించినవి కావని ధ్రువీకరించామని సిపిఒ తెలిపారు. మిగిలిన 386 ఫిర్యాదుల్లో 100 నిమిషాల్లోపు పరిష్కరించామన్నారు. మిగిలిన 37 ఫిర్యాదులను వంద నిమిషాలు పైబడిన తర్వాత పరిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారి ద్వారా జిల్లాకు సంబంధించి గత నెల 16వ తేదీ నుండి ఈ నెల 23 వ తేదీ వరకు 33 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వెలగపూడి నుంచి ఫిర్యాదులు 33 రావడం వచ్చాని మొత్తం 33 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.

విద్యా కానుక స్టాక్ పరిశీలన

ప్రజాశక్తి -మామిడి కుదురు

మామిడికుదురు మండలానికి సంబంధించి 2024 సంవత్సరమునకు మండల అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరఫరా చేసే విద్యా కానుక అయిదు వస్తువులు (స్కూల్ బ్యాగ్, యూనిఫారం, టెక్స్ట్ బుక్ మరియు వర్కుబుక్స్, యూనిఫారం బెల్ట్ మరియు డిక్షనరీ)సంబంధించి లూటుకుర్రు హైస్కూల్లో బుధవారం అబ్జర్వర్ డి.మాధవీలత పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సిఎంఒ సుబ్రహ్మణ్యం, ఎంఇఒ-వన్ ఎస్‌లక్ష్మీనారాయణ, ఎంఇఒ-2 ఎమ్.వెంకన్న బాబు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

మాట్లాడుతున్న సిడిపిఒ వైబిటి.సుందరి

ప్రజాశక్తి-గోపాలపురం

బాల్యవివాహాలను అరికట్టి, ఆడపిల్లలకు విద్యను అందించాలని సిడిపిఒ వైబిటి.సుందరి అన్నారు. బుధవారం మండలంలోని అంబేద్కర్ ఆశ్రమ పాఠశాల్లో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో బేటి బచావో బేటి పఢావో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలను పూర్తిగా విడనాడాలని, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను గురించి, బాలికల విద్య హక్కు చట్టం లైంగిక వేధింపులు, పోక్సోచట్టం తదితర అంశాలు, రక్తహీనత నివారణ కోసం బాలికలు సంపూర్ణ పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించేందుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి అని అన్నారు. భ్రూణ హత్యల నిర్మూలనకు పిలుపునిచ్చారు. ఆడ, మగ అనే లింగ బేధం వద్దని ఎవరైనా ముద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసి డిపిఒ యువి. పద్మావతి, సెక్టార్ సూపర్‌వైజర్ జివి.రమణ, స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఐ లాండ్ శేరిలంకలో సూర్య ప్రకాష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో ఐలాండ్ గ్రామమైన శేరిలంక లో బుధవారం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హారతులు ఇచ్చి సూర్య ప్రకాష్ ఘన స్వాగతం పలికారు. గడపగడపకూ సూర్యప్రకాష్ వెళ్లి అభివాదం చేస్తూ స్థానిక ప్రజల ను పలకరిస్తూ... స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో వాటికి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కందులపాలెంలో టిడిపి అభ్యర్థి సుభాష్..

రామచంద్రపురం మండలంలోని కందులపాలెం గ్రామంలో టిడిపి అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రబాబు ప్రకటించిన పథకాలు వివరించారు. వృద్ధులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలంలో ఎంఎల్ఎ వేగుళ్ల ..

కపిలేశ్వరపురం మండలం లోని పలు గ్రామాలైన వడ్లమూరు, నిడసన మెట్ట, అచ్యుతాపురం , నేలటూరు, వల్లూరు, గ్రామాల్లో బుధవారం కూటమి అభ్యర్థి బలపరిచిన టిడిపి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పర్యటించి ఆప్యాయంగా అభివాదం చేస్తూ స్థానిక ప్రజలను పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివద్ధిని ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన పనులను ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండలంలోని మహిళలు , గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థి వరప్రసాద్..

మామిడికుదురు కూటమి బలపరిచిన రాజోలు నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి దేవ వరప్రసాద్ బుధవారం మామిడికుదురు లో ప్రచారం నిర్వహించారు. ఆల్ క్యాస్ట్ కాలనీ, యానాదుల కాలనీల్లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు ఈ ప్రచారం లో మద్దాల పెద్దకాపు, యింటి మహేంద్ర, మట్టా సత్తి బాబు తదితరులు పాలుగున్నారు .

పలు గ్రామాల్లో ఆనందరావు..

ఉప్పలగుప్తం కూటమి బలపరిచిన టిడిపి అమలాపురం నియోజకవర్గ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు కిత్తన చెరువు, సరిపల్లి గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువ ఓటర్లు ఆసక్తిగా ఎన్నికల ప్రచారంలో ఉత్సాహం చూపించారు. అమరావతి రాజధాని అభివద్ధి అమలాపురం అభివద్ధికి తనకు ఓటు వేయాలని ఈ సందర్భంగా ఆనందరావు యువ ఓటర్లను అభ్యర్థించారు.

విశ్వరూప్ విస్తృత ఎన్నికల ప్రచారం..

ఉప్పలగుప్తం చిన గాడవిల్లి, పెద గాడవిల్లి, మునిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి పినిపే విశ్వరూప్ విస్తత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బండారు నామినేషన్‌కు తరలిన నాయకులు

ప్రజాశక్తి-ఆలమూరు

కూటమి బలపరిచిన కొత్తపేట టిడిపి అభ్యర్థి బండారు సత్యానందరావు నామినేషన్‌కు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల శ్రేణులు బుధవారం తరలివెళ్లారు. బుధవారం మండల పరిధి 18 గ్రామాల నుంచి వాడపాలెం బండారు నివాసం వద్ద చేరి, పాదయాత్రలో పాల్గొనేందుకు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు బయలుదేరి వెళ్లారు.

కడియం నర్సరీని సందర్శించిన తెలంగాణ అటవీ శాఖ సిబ్బంది

'సత్యదేవా'లో తెలంగాణ అధికారులు

ప్రజాశక్తి-కడియం

దేశ, విదేశాల్లో లభ్యమయ్యే అరుదైన, ఎంతో విలువైన ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం ప్రాంతమని తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ అధికారి నాగిని భాను అన్నారు. మండలంలోని కడియపులంక శ్రీ సత్యదేవా నర్సరీని అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి నాగిని భాను ఆధ్వర్యంలో 22వ బ్యాచ్‌కు చెందిన 16 మంది ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు బుధవారం నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా నాగిని భాను మాట్లాడుతూ ఇక్కడ ఉన్న, కొన్ని వేల రకాల మొక్కజాతులు, వాటి శాస్త్రీయ నామాల గురించి విపులంగా తెలుసుకోవచ్చన్నారు. ఉద్యానవన శిక్షకులకు, తెలంగాణ అటవీశాఖ ద్వారా రాష్ట్రంలోని అడవులను అభివృద్ధి చేయడం కోసం ఈ ప్రదేశాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అందుకే తాము ఏర్పాటు చేసే విజ్ఞాన పర్యటనల్లో తప్పనిసరిగా కడియం ప్రాంతాన్ని ఎప్పుడూ ఎంచుకుంటామని వారు అన్నారు. ఈ నర్సరీలో ఉత్పత్తి అయ్యే కొన్ని రకాల మొక్కల వివరాలను నర్సరీ అధినేత డాక్టర్ పుల్లా చంటియ్య, మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా సత్యనారాయణను అడిగి తెలుసుకొన్నారు. కొన్ని మొక్కలను వారు కొనుగోలు చేసారు. ఈ కార్యక్రమంలో పుల్లా రామకృష్ణ, మెర్ల కృష్ణ పాల్గొన్నారు.

ఎదుర్లంక వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. ఎస్‌పి ఎస్.శ్రీధర్, ఎస్‌ఇబి ఎఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా ఆదేశాల మేరకు జిల్లా అంతటా 2024-సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన జొన్నాడ, గోపాలపురం, బొబ్బర్లంక, దిండి, ఎదుర్లంక నరసాపురపుపేట చెక్ పోస్టుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా పోలీసులు వివిధ ఎఫ్ఎస్‌టి బృందాలు మంగళవారం రూ.17,71,000 నగదు, రూ.4,87,569 విలువైన 7.49 కేజీల వెండి ఆభరణాలు మొత్తం సీజ్ చేశారు. చేసినారు. బుధవారం రూ.2,20,000 నగదు సీజ్ చేశారు. మొత్తం నగదు రూ.19,91,000, వెండి ఆభరణాలు 7.49 కేజీలు సీజ్ చేశారు.

కాలి బూడిదైన జామాయిల్ తోట

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రమాదవశాత్తు జామాయిల్ తోటకు నిప్పంటుకుని సుమారు రూ.4 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. వివరాల ప్రకారం గోపాలపురం మండలం గుడ్డిగూడెం గ్రామ శివార్లలో బుధవారం తోట రాజబాబుకు చెందిన మూడు ఎకరాల జామాయిల్ తోట ప్రమాదవశాత్తు కాలి బూడిదైయినట్లు రైతు రాజబాబు తెలిపారు. నష్టం సుమారు రూ.4 లక్షలు ఉంటుందన్నారు. తూతిగ రామకృష్ణ, గండ్రోతు శ్రీరామమూర్తికి చెందిన సుమారు 50 మామిడి మొక్కలు, వరిగడ్డివాము, తగలబడినట్లు రైతులు తెలిపారు. వీటి నష్టం సుమార్లు రెండు లక్షలు ఉంటుందని బాధిత రైతులు రామకృష్ణ, శ్రీరామమూర్తి తెలిపారు. ప్రమాద సమయంలో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించినా ఎవరూ రాకపోవడంతో స్థానికంగా ఉన్న రైతుల సహకారంతో మంటలను అదుపు చేసినట్లు రైతులు పేర్కొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ మాధవీలత సూచించారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, డిఆర్‌ఒ నరసింహులుతో కలసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఎన్నికల సంఘం సరళతరం చేసిందన్నారు. ఉద్యోగి ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గంలో ఓటరుగా నమోదైనా తాను విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న పిఒలు, ఎపిఒలు, పోలీసు సిబ్బంది, సెక్టార్ ఆఫీసర్లు, వీడియోగ్రాఫర్లు, ఎన్‌సిసి, డ్రైవర్లు, ఇతర అధికారులు ఈ నెల 26 లోగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12ను తాము పనిచేసే ప్రాంతంలోని ఎన్నికల అధికారులకు సమర్పించాలని సూచించారు. వాటిని అధికారులు వారి సొంత నియోజకవర్గానికి పంపుతారన్నారు. ఒక జిల్లాలో విధుల్లో ఉన్న ఉద్యోగికి మరో జిల్లాలో ఓటు ఉంటే తాను పని చేస్తున్న జిల్లా కేంద్రంలోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఈ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చునని, ఇదే నిబంధన నియోజకవర్గాలకు కూడా వర్తిస్తుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లో వినియోగించుకునేందుకు వీలుగా ఒక రోజు క్యాజువల్ లీవ్‌ను మంజూరు చేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఏవిధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలో చిత్రీకరించిన వీడియో ద్వారా ఉద్యోగ సంఘ నాయకులకు అవగాహన కల్పించారు. ఫారం-12 డి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు పత్రం, ఫారం-13 ఎ ఓటరు డిక్లరేషన్, ఫారం-13 బి కవరు లోపల పోస్టల్ బ్యాలెట్ పెట్టాల్సిన కవరు, ఫారం-13 సి .. కవరు పైన ఉండే కవరు, రిటర్నింగ్ అధికారికి తిరిగి పంపించాల్సిన కవరు, ఫారం-13 బి కవరులో పోస్టల్ బ్యాలెట్, 13ఎ ఓటరు డిక్లరేషన్, ఫారం-13 డి పోస్టల్ బ్యాలెట్ వేసే సమయంలో ఓటరు పాటించాల్సిన విధానాలను వివరించారు. ఉద్యోగి డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయకపోవడం, డిక్లరేషన్ ఫారంలో బ్యాలెట్ పేపరు సీరియల్ నంబరు వేయకపోవడం డిక్లరేషన్ ఫారంపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ లేకపోవడం ఓటేసిన పోస్టల్ బ్యాలెట్‌ను 13 బి కవరులో పెట్టకపోవడం లేదా సరిగా సీలు వేయక పోవడం బరిలో నిలిచిన ఏ అభ్యర్థికి చెందకుండా పైన లేదా కింద మార్క్ చేయడం వంటి కారణాల వల్ల పోస్టల్ బ్యాలెట్ తిరస్కరించే అవకాశం ఉందని వివరించారు. కావున పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు అందరూ నిబంధనలను గుర్తుంచుకుని పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగీ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులు వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

దళిత యువకునిపై పెత్తందారుల దాడి

ప్రజాశక్తి - సీతానగరం

దళిత యువకునిపై పెత్తందారులు మంగళవారం రాత్రి దాడి చేయడంతో యువకుడు గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సామర్లకోట సమీపంలోని జి.రాగంపేటకు చెందిన కొండ్రు సునీల్ కూలి పనుల నిమిత్తం రఘుదేవపురంలో ఉంటున్నాడు. మంగళవారం రాత్రి ప్రభుదేవపురంలో వినాయకుని గుడి వద్ద ఉన్న చెరువు గట్టుపూ స్కూటీపై వెళ తుండగా ఇద్దరు యువకులు వెనుక మరోక స్కూటీపై వస్తూ హారన్ కొట్టారు. వారిని ప్రక్కకు తొలగి వెళ్ళమని చెప్పినందుకు ఆ యువకునిపై నలుగురు అగ్రవర్ణాల యువకులు దాడికి పూనుకున్నారు. వినాయకుని గుడి వద్ద నలుగురు యువకులు సునీల్‌ని ఆపి నీది ఏ కులం ఎక్కడి నుండి వచ్చావని ప్రశ్నించారు. తాను ఎస్‌సి అని, రాగంపేట అని చెప్పగా దారికి అడ్డు వస్తున్నావు అంటూ అక్కడ పక్కనే ఉన్న ట్రైల్స్ ముక్కలతో గాయపరిచినట్లు బాధిత యువకుడు తెలిపాడు. యువకుడి తలమీద, ప్రక్కటెముకల్లో, చేతిమీద, ఎడమ తుంటిమీద బలమైన దెబ్బలు తగిలి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సీతానగరం ఎస్ఐ రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత యువకుడిని వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యుల రిపోర్ట్, బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు ఎంఎల్‌సి కేసుతో పాటు దాడి చేసిన సిద్దా కోటేష్, సిద్దా సాయి, బొంగు సాయి, సూరి లక్ష్మణ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

దాడిలో గాయపడిన యువకుడు

ప్రాణనష్టం తరువాత పనులు చేపట్టిన కాంట్రాక్టర్

ప్రాణాలు తీస్తున్న రోడ్డు నిర్మాణ పనులు

ప్రజాశక్తి - సీతానగరం

మంగళవారం రాత్రి వేళ రాపాక నిర్మాణ పనులు జరుగుతున్న తూము వద్ద కాంట్రాక్టర్ నిర్లాక్యంతో ప్రమాదంలో యువకుడు మతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రాపాక తూము వద్ద నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఎటువంటి ప్రమాద సూచికలు, రోడ్డు మార్గ సూచికలు, నిర్మాణం వద్ద లైట్లు, రక్షణ చర్యలు ఏర్పాటు చేయలేదు. దీంతో కారణంగా రెండు ప్రమాదాలు జరిగాయి. మంగళవారం కోరుకొండ వడ్డీల పేటకు చెందిన ముగ్గురు యువకులు బైకుపై రఘుదేవపురంలో చింతాలమ్మ సిరికి వస్తూ రాపాక తూము వద్ద మలుపు తిరిగే క్రమంలో ముగ్గురు యువకులు తూములో పడిపోయారు. విషయం తెలుసుకున్న సీతానగరం ఎస్ఐ రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని యువకులను బయటకు తీశారు. ఒక యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో పోలీస్ వాహనంలో రఘుదేవపురంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మిగిలిన ఇద్దరు యువకులకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన స్థలం వద్ద కొందరు కాంట్రాక్టర్ రక్షణ చర్యలు ఏర్పాట్లు చేయలేదని స్థానికులు ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు జరగాల్సిన నష్టం జరిగిన తరువాత బుధవారం కాంట్రాక్టర్ మట్టితో తూము వద్ద గోతులు పూడ్చడానికి పనులు చేపట్టారు. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి సతీష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

అట్టహాసంగా మంత్రి దాడిశెట్టి నామినేషన్

ప్రజాశక్తి-కోటనందూరు

వైసిపి తుని నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి దాడిశెట్టి రాజా బుధవారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. తుని నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి వచ్చారు. మంత్రి స్వగ్రామమైన ఎస్.అన్నవరం నుంచి బయల్దేరి గొల్ల అప్పారావు సెంటర్, తుని ఏరియా ఆసుపత్రి మీదుగా ప్రధాన కూడలిని కలుపుతూ అభిమానులు, సనాతన సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో ర్యాలీ సాగింది. దీంతో ప్రధాన రహదారులు జనంతో కిక్కిరిసి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. తుని నియోజకవర్గ ఎన్నికల అధికారి రిటర్నింగ్ అధికారికి కెవి రామలక్ష్మికి మంత్రి దాడిశెట్టి రాజా నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, లాలం బాబ్జి, సోడిశెట్టి సత్యనారాయణ, పోతల లక్ష్మణ్, అనిశెట్టి సూరి శేఖర్ రెడ్డి, షేక్ ఖాజా, రేలంగి రమణ గౌడ్, బోడపాటి సతీష్, కోటనందూరు ఎంపిపి లగుడు శ్రీనివాస్, మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ మాకినేని బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, సర్పంచులు గర్నింగు దొరబాబు, జిగటాల వీరబాబు, వైసిపి నాయకులు లంక ప్రసాద్, జిగటాలకోట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేయడానికి తరలి వెళుతున్న మంత్రి దాడిశెట్టి రాజా

పిఠాపురం బరిలో ట్రాన్స్ జెండర్ తమన్నా సింహాద్రి

పిఠాపురం : పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి భారత చైతన్య యువజన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా ట్రాన్స్ జెండర్ బిగ్ బాస్ ఫ్రేమ్ తమన్నా సింహాద్రి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రామ సుందర్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

కోడ్ ఉల్లంఘనపై కేసుల నమోదు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి చెక్‌పోస్ట్ వద్ద ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వాహనాలపై అధికారులు కేసులు నమోదు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు. బుధవారం వాహన తనిఖీలు చేస్తుండగా రాజమహేంద్రవరం వైపు నుంచి వస్తున్న కారు ముందు అద్దంపై కూటమి స్టిక్కర్ ఉండి దానిపై జనసేన పార్టీకి చెందిన గ్లాస్ గుర్తు ఉండటాన్ని గుర్తించారు. కోడ్ ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మహా సిమెంట్ కంపెనీకి చెందిన వాహనంలో గిఫ్ట్ బాక్సులు ఉన్నట్టు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదుచేసినట్టు తెలిపారు.

జోరుగా నామినేషన్లు

రాజమండ్రి రూరల్ స్థానానికి నామినేషన్ వేస్తున్న మంత్రి వేణు

రాజమహేంద్రవరం రూర్‌లో వేణు నామినేషన్

రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం రూరల్ వైసిపి అభ్యర్థిగా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ బుధవారం నామినేషన్ వేశారు. కలెక్టరేట్‌లోని జిల్లా కార్యాలయంలో రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జెసి తేజ్‌భరత్‌కు ఆయన నామినేషన్ పత్రాలను అందించారు. ఆయన వెంట వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, వైసిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, రాష్ట్ర గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నక్కా రాజబాబు, న్యాయవాది గొందేశి శ్రీనివాసరెడ్డి, వైశ్య సంఘం నాయకులు బొండాడ ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ అర్బన్‌కు ఆరుగురు నామినేషన్

కాకినాడ : కాకినాడ సిటీ నియోజకవర్గానికి సంబంధించి బుధవారం ఐదుగురు నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావుకు అందజేశారు. నామినేషన్ వేసినవారిలో వైసిపి నుంచి ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ద్వారంపూడి వీరభద్రారెడ్డి, జై భీమ్‌రావ్ భారత పార్టీ నుంచి గింజాల చక్రవర్తి, టిడిపి నుంచి నారాయణరావు, వనమాడి వెంకటేశ్వరరావు నామినేషన్లు దాఖలు చేశారు.

ఎంపీ అభ్యర్థి తంగెళ్ల నామినేషన్ అనంతరం మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

ముమ్మిడివరంలో పది మంది నామినేషన్లు

ముమ్మిడివరం : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఆరో రోజైన బుధవారం పది నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహన్‌రావు తెలిపారు. టిడిపి అభ్యర్థిగా దాట్ల పార్వతీదేవి, కాంగ్రెస్ అభ్యర్థిగా పాలెపు ధర్మారావు, పాలెపు లక్ష్మి, స్వతంత్ర అభ్యర్థిగా చీకురుమిల్లి రవికుమార్, తెలుగు నవ గర్జన పార్టీ అభ్యర్థిగా మల్లాడి కృష్ణారావు, బిఎస్‌పి నుంచి వాకపల్లి భీమారావు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా దడాల రామకృష్ణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా రాగిరెడ్డి మహాలక్ష్మి, వైసిపి నుంచి పొన్నాడ నీరజ, పొన్నాడ వెంకటసతీష్ కుమార్ నామినేషన్లు వేశారు.

జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల నామినేషన్

కాకినాడ : భారీ జన సందోహం మధ్య జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. కాకినాడ విద్యుత్ నగర్‌లోని ఆయన కార్యాలయం నుంచి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాసం భారీ ర్యాలీ నిర్వహించారు. మేళ తాళాలు, కొమ్ము డ్యాన్సులతో ర్యాలీ సాగింది. ర్యాలీ మధ్యలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చేరారు. అక్కడ నుంచి మెయిన్ రోడ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ మీదుగా కలెక్టరేట్ వరకూ సాగింది. అనంతరం కలెక్టరేట్‌లో తంగెళ్ల తన నామినేషన్ పత్రాలను ఆర్ఒకు అందించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి, జనసేన, బిజెపిలు కూటమిగా ఏర్పడ్డాయన్నార. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థిగా జనసేన తరపున ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారని ఆయన చెప్పారు. ఆయన చిన్న స్థాయి నుంచి వ్యాపారవేత్తగా ఎదిగారన్నారు. కాకినాడ పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ముందు ఉంచుతారని నమ్ముతున్నానన్నారు. ఒకప్పుడు కాకినాడలో ప్రశాంత వాతావరణంగా ఉండేదని ప్రస్తుతం గంజాయి, మాఫియాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. రాష్ట్రాన్ని వైసిపి బారి నుంచి కాపాడేందుకే కూటమిగా బరిలో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ టిడిపి అభ్యర్థి వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి,, నాయకులు తోట సుధీర్, బుర్ర కృష్ణంరాజు, బోళ్ల కృష్ణమోహన్, ఉండవల్లి వీర్రాజు, టివి. రామారావు, వరుపుల తమ్మయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో ర్యాలీగా వెళ్తున్న ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు

అభిమానుల నడుమ శ్యామ్ కుమార్ నామినేషన్

అమలాపురం రూరల్ : అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పరమట శ్యామ్ కుమార్ బుధవారం నామనేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఆయన సమనస సర్పంచ్‌గా ఉన్నారు. టిడిపి నుంచి టిక్కెట్‌ను ఆశించి భంగపడ్డారు. దీంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో లింగోలు పెద్దకాపు, యళ్ల జగ్గారావు, నల్లా ఏసుబాబు,బుడ్డిగ శ్రీను, శివగంగ శ్రీను, తోతరమూడి సాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మాదేపల్లి నామినేషన్

పిఠాపురం : పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాదేపల్లి సత్యానందరావు బుధవారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఎంపిడిఒ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.రామసుందర్‌రెడ్డికి అందజేశారు.అలాగే వైసిపి అభ్యర్థిగా వంగా కాశీ విశ్వనాథ, జనసేన పార్టీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ తరపున మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆ పార్టీ లీగల్ సెల్ అడ్వయిజర్ ప్రతాప్, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థిగా తమన్నా సింహాద్రి ఒక సెట్ నామినేషన్ పత్రాన్ని, జై భీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి జగ్గారపు మల్లికార్జున మరో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఎం.వీరబాబు, స్వతంత్ర అభ్యర్థులుగా ఈటి జగదీష్, పైండా వీర ప్రభాకరరావు, బొలిశెట్టి గౌరిమణి నామినేషన్ వేశారు.

అమలాపురం పార్లమెంట్‌కు 8మంది నామినేషన్

అమలాపురం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం బుధవారం కూడా కోలాహలంగా కొనసాగింది. 6వ రోజు అమలాపురం పార్లమెంట్ నియోజక వర్గానికి 8 మంది అభ్యర్థులు 12 సెట్ల నామినేషన్లను ఆర్ఒ హిమాన్షుశు

కొత్తపేటలో నామినేషన్ వేస్తున్న టిడిపి అభ్యర్థి బండారు సత్యానందరావు

క్లాకు అందించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున జంగా గౌతమ్ మూడు సెట్ల నామ పత్రాలను, రిపబ్లిక్ పార్టీ తరపున గిడ్డి జ్ఞాన ప్రకాశరావు ఒక సెట్ నామ పత్రాలను, జై భీమ్ రావు పార్టీ తరపున యాలంగి రమేష్ రెండు సెట్స్ నామినేషన్లు, తెలుగు నవ గర్జన పార్టీ తరపున నాగబాబు కాట్రు ఒక సెట్ నామ పత్రాలు, టిడిపి తరపున గంటి హరీష్‌మాథూర్ రెండు సెట్స్ నామ పత్రాలను, జాతీయ జనసేన తరపున జిల్లెల రమేష్ ఒక సెట్ నామ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థి గా మాకే దేవే ప్రసాద్ ఒక సెట్ నామ పత్రాలను, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ తరపున కాప కళ్యాణ్ ఒక సెట్ నామ పత్రాలను వేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గౌతమ్ నామినేషన్

అమలాపురం : అమలాపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా జంగా గౌతమ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో ఆయన కలెక్టరేట్‌కు చేరుకుని మూడు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ అధికారి, కలెక్టర్ హిమాన్షుశుక్లాకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయితాబత్తుల సుభాషిణి, ఎఐసిసి సభ్యులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, సిపిఐ, సిపిఎం, నాయకులు కె.సత్తిబాబు, కారెం వెంకటేశ్వరరావు, పిసిసి ఉపాధ్యక్షులు ముషణి రామకృష్ణ, కొత్తూరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, పిసిసి సెక్రటరీ మాచవరపు శివన్నారాయణ, మహ్మద్ ఆరిఫ్, పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్‌బాబు, పాల్గొన్నారు.

రామచంద్రపురంలో కాంగ్రెస్ అభ్యర్థి కోట నామినేషన్

రామచంద్రపురం : కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థిగా కోట శ్రీనివాసరావు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. రాజగోపాల్ సెంటర్ నుంచి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్డీ ఖాన్, సిపిఐ కార్యదర్శి పెద్దిరెడ్డి రాము, ఎం.ప్రేమానందం, వి.కృష్ణమూర్తి, ఎమ్‌డి.గౌస్, సిపిఎం నాయకులు నూకల బలరాం, ఖురేషి, కోట త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో నలుగురు నామినేషన్ దాఖలు

గోపాలపురం : గోపాలపురంలో నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని ఆర్ఒ కెఎల్.శివజ్యోతి తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రాపాక హరీష్‌కుమార్, ముక్కవల్లి వెంకట రమణ, వైసిపి తరుపున తానేటి వనిత, జై భారత్ పార్టీ అభ్యర్థిగా ములగాల శ్రీనివాస రావు నామినేషన్ దాఖలు చేశారు.

తునిలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరావు

తుని కాంగ్రెస్ అభ్యర్థిగా గేలం నామినేషన్

తుని : తుని అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా గేలం శ్రీనివాసరావు బుధవారం నామినేషన్ వేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎంఎం.పళ్లంరాజు, సీనియర్ నాయకులు కనుమూరి బాపిరాజు, సిపిఐ నాయకులు తాటిపాక మధు, కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పాండు రంగారావు తదిరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు నామినేషన్

మండపేట : నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు బుధవారం నామినేషన్ వేశారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంఎల్ఎ బిక్కిన కృష్ణార్జున చౌదరి, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైసిపి నాయకులు వేగుళ్ల పట్టాభి రామయ్యచౌదరి, రెడ్డి రాధాకృష్ణ ఆయన వెంట ఉన్నారు. బుధవారం ఒక్కరోజే 13 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి. తోట తనయుడు తోట పృథీ, టిడిపి తరుపున ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఆయన అల్లుడు వంక సాయికుమార్, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున కామన ప్రభాకరరావు, ఆయన భార్య కామన సత్యవాణి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున నల్లా చిన్నారావు, స్వతంత్ర అభ్యర్థులుగా కోన సూర్యభాస్కరరావు, మార్ని సత్యన్నారాయణ, రాయుడు శ్రీనివాసులు నామినేషన్లు వేశారు.

టిడిపి అభ్యర్థిగా బండారు నామినేషన్

కొత్తపేట : టిడిపి అభ్యర్థిగా బండారు సత్యానందరావు బుధవారం నామినేషన్ వేశారు. ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్ఒ జివివి.సత్యనారాయణకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఆయన వెంట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి ఉన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రౌతు సూర్యప్రకాశరావు, కాశీ విశ్వనాథం. లేబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దడాల చంద్రరావు, జై భారత్ పార్టీ అభ్యర్థిగా సత్యాల అరుణ్ కిరణ్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాయుడు రాజు, ఇసుకపట్ల ఇమ్మానుయేలుకుమార్ నామినేషన్లు వేశారు.

రాజోలు కాంగ్రెస్ అభ్యర్థి సరెళ్ల నామినేషన్

రాజోలు : రాజోలు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా సరెళ్ల ప్రసన్న కుమార్ బుధవారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఆయన భార్య సరెళ్ల ఉషారాణి మరొక సెట్ నామినేషన్ వేశారు. నవరంగ కాంగ్రెస్ పార్టీ తరుపున సాకా వరప్రసాద్ రావు ఒక సెట్,ఆయన భార్య ఉషారాణి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.అలాగే నవరంగ కాంగ్రెస్ పార్టీ తరుపున సాకా వరప్రసాద్ రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలు ఆర్వో కు సమర్పించారు.

కాకినాడ రూరల్‌లో ఆరు నామినేషన్లు

కాకినాడ రూరల్ : కాకినాడ రూరల్ నియోజకవర్గానికి బుధవారం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా కర్రి గోపాలకృష్ణ, జనసేన అభ్యర్థిగా పంతం సందీప్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పలివెల స్వరూప్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పిల్లి సత్యలక్ష్మి, పిల్లి సుజన బహుజన సమాజ పార్టీ అభ్యర్థిగా సాధనాల రాజు ఒక సెట్ కాకినాడ రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఇట్ల. కిషోర్ కు సమర్పించారు.

పిఠాపురంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సత్యానందరావు

రామచంద్రపురంలో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కోట శ్రీనివాసరావు

అమలాపురంలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న జంగా గౌతమ్

రాజోలులో నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రసన్నకుమార్

పి.గన్నవరం ఎవరికి ?

నియోజకవర్గంలో త్రిముఖ పోరు

పోటా పోటీగా విప్పర్తి, గిడ్డి, కొండేటి ప్రచారం

ప్రజాశక్తి -మామిడికుదురు

వైనతేయ, వశిష్ట, గౌతమి నదీపాయల వెంబడి పచ్చని పంట పొలాలతో కొబ్బరి చెట్లతో చమరు సహజవాయుల తో కళ కళ లాడుతూ జిల్లాకే తలమానికంగా రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తుంది పి.గన్నవరం నియోజకవర్గం. రాజోలు ద్విసభ్య నియోజకవర్గం నుంచి 1962లో నగరం నియోజకవర్గంగా ఏర్పడింది. పునర్విభజనలో భాగంగా 2009లో మామిడికుదురు మండలంలో 11గ్రామాలు, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి మండలాలతో కలిపి పి.గన్నవరం నియోజకవర్గం ఎర్పడింది

ఎవ్వరికి వరమో...

2024 పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. పి.గన్న'వరం' ఎవరిని వరిస్తుందో అన్నదానిపై ఆసక్తి నెలకొంది. 2019 ఎన్నికల్లో వైసిపి తరుపున పోటీ చేసిన కొండేటి చిట్టిబాబు విజయం సాధించి ఎంఎల్ఎగా నిలిచారు. 2024 ఎన్నికల్లో ఆయనకు వైసిపి నుంచి టిక్కెట్ రాలేదు. దీంతో ఆయన కాంగ్రెస్ పంచన చేశారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ప్రస్తుతం వైసిపి అభ్యర్థిగా జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు బరిలో నిలిచారు. ఇప్పటికే ఆయన నామినేషన్ వేసి ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. మరోవైపు కూటమి నుంచి జనసేన అభ్యర్థిగా మాజీ పోలీసు అధికారి గిడ్డి సత్యనారాయణ పోటీకి దిగారు. గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. మొదట్లో ఈ టిక్కెట్‌ను టిడిపి నుంచి మహాసేన రాజేష్‌కు కేటాయించింది. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆయన ఎన్నికల నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించారు. తరువాత గిడ్డి సత్యనారాయణను జనసేన నుంచి పోటీకి దింపారు.

గత ఎన్నికల్లో విజయాలిలా...

రాజోలు ద్విసభ్య నియోజకవర్గంలో అంతర్భాగంగా కొనసాగిన నగరం నియోజకవర్గం అప్పట్లో జనరల్ స్థానం కావడంతో కాంగ్రెస్ తరపున నైనాల గణశ్వరరావు పోటీ చేసి గెలుపొందారు.



1967లో నగరం ఎస్‌సి రిజర్వ్ నియోజకవర్గంగా మారింది. ఇక్కడ పది సార్లు జరిగిన ఎన్నికల్లో ఐదుసార్లు కాంగ్రెస్, నాలుగు సార్లు టిడిపి, అనంతరం టిడిపి, బిజెపి పొత్తులో భాగంగా బిజెపి ఒకసారి విజయం సాధించింది. 1967లో గెడ్డం మహాలక్ష్మి 11,694ఓట్లు, 1972లో తిరిగి మహాలక్ష్మి 2,181ఓట్లు, 1978లో నీతిపూడి గణపతిరావు 14,508 ఓట్లు, 1989లో మరోసారి ఆయనే 4,476 ఓట్లు, 2004లో పాముల రాజేశ్వరి దేవి 9,281 ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విసయం సాధించారు.

టిడిపి పార్టీ విషయానికి వస్తే 1983లో ఉండ్రు కృష్ణారావు 18,765 ఓట్లు, 1985లో 2వ సారి ఉండ్రు కృష్ణారావు 23,783 ఓట్లు, 1994లో మూడవసారి ఉండ్రు కష్ణారావు 28,056 ఓట్లు, 1996లో పులపర్తి నారాయణమూర్తి 10,477 ఓట్లు, 1999లో టిడిపి,బిజెపి పొత్తులో భాగంగా బిజెపి అభ్యర్థి మానేపల్లి అయ్యాజీ వేమా 16,592 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. పి.గన్నవరం నియోజకవర్గంగా ఏర్పడిన తరువాత మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో 2009లో పాముల రాజేశ్వరిదేవి కాంగ్రెస్ ఎంఎల్ఎగా, 3,105 ఓట్లు, 2014ఎన్నికలో టిడిపి అభ్యర్థి పులపర్తి నారాయణమూర్తి 13,556ఓట్లు, 2019 ఎన్నికలో వైసిపి అభ్యర్థి కొండేటి చిట్టిబాబు 21,542 ఓట్లు మెజార్టీతో ఎంఎల్ఎగా విజయం సాధించారు.

ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె. నివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇస్తుందన్నారు. అలాగే సామాజిక మాధ్యమాలైన సోషల్ మీడియా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్‌సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయన్నారు. వీటిలో ప్రసారాలకు కూడా ఎంసిఎంసి అనుమతి తప్పని సరి అన్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలుగానీ వారి తరపున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రసారం చేయుటకు 3 రోజులు ముందుగా జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్టర్ కానీ రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసిఎంసి కమిటీ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి మంజూరు చేస్తుందని చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్‌లు, డిజిటల్ డిస్ ప్లే, మొబైల్ నెట్‌వర్క్‌ల ద్వారా ఎస్‌ఎంఎస్, వాయిస్ మెసేజ్‌లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ , ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయన్నారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రయివేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందని తెలిపారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ప్రచురించాల్సిన ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసిఎంసి నుంచి అనుమతి పొందిన ప్రకటనలను మాత్రమే ప్రచురించాలని ఆయన వెల్లడించారు.

ఓటుతో వైసిపి అరాచక పాలనకు ముగింపు : దాట్ల

ప్రజాశక్తి - కాట్రేనికోన

వైసిపి ఆరాచక పాలనకు ఓటుతోనే ముగింపు పలకాలని టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. కాట్రేనికోన మండల లక్ష్మీవాడ, పెనుమళ్ల గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరాజుకు ప్రజలు హారతులతో స్వాగతం పిలికారు. ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కరారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని ధరలూ ఆకాశాన్నంటాయన్నారు. రాష్ట్రంలో శాంతి భత్రలకు విఘాతం కలిగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో తన హాయంలో ఎటువంటి వివాదాలు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షించామన్నారు. ప్రస్తుతం ఎంఎల్ఎ వర్గాల మధ్య విబేధాలను సృష్టించి తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో ముమ్మిడివరం నియోజకవర్గ అభివృద్ధిని చూడాలంటే సైకిల్ గుర్తుపై ఓటువేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తానని సుబ్బరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వర రావు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పెనుమళ్లలో ఓట్లు అభ్యర్థిస్తున్న దాట్ల సుబ్బరాజు